## హిందూ స్త్రీల

# ఉన్నతి - అధోగతి



305.4
71,488

## డా॥ బి. ఆర్. అంబేద్కర్

TE 133
2/72

# హిందూ స్త్రీల
# ఉన్నతి - అధోగతి

మూలం :

డా॥ బి. ఆర్. అంబేద్కర్

స్వేచ్ఛానువాదం :

దుర్గం సుబ్బారావు B. Sc., B. L.

ప్రచురణ :
దళిత స్త్రీ సాహిత్య పరిషత్
విజయవాడ

HINDU STHREELA UNNATHI - ADHOGATHI
(Rise and Fall of Hindu Women)

Dr. B. R. AMBEDKAR

305.4

Telugu Translation :
DURGAM SUBBA RAO

ప్రథమ ముద్రణ : జూన్ 1993

C 7607

కాపీలు : 2000

71,488

హక్కులు : అనువాదకుడు

వెల : 3-00 రూ||లు

ప్రచురణకర్త :
బి. యం. లీలాకుమారి
కన్వీనర్
దళిత స్త్రీ సాహిత్య పరిషత్
ఇండస్ట్రియల్ ఎస్టేట్ (పోస్టు)
కృష్ణనగర్, విజయవాడ - 520 007.

# ముందుమాట

ఇప్పటికి 43 సంవత్సరాల క్రితమే 'బౌద్ధమూ-హిందూమతం'పై అంబేద్కర్ చేసిన తులనాత్మక పరిశీలన ఐనటువంటి 'హిందూ స్త్రీల ఉన్నతి - అధోగతి' అనే వ్యాసం 'మహాబోధి' పత్రికలో ప్రచురితమయ్యింది. భారతదేశంలోని స్త్రీల అధోగతికి బుద్ధుడే కారణమని ఆరోపిస్తున్న బ్రాహ్మణ మతవాదుల దుష్ప్రచారాన్ని ఎదుర్కొనడానికై డా॥ అంబేద్కర్ ఈ పరిశోధనాత్మక వ్యాసాన్ని రచించారు. అసమానత్వాన్ని బోధిస్తూ వర్ణవివక్షతతో, లింగవివక్షతతో ఆది భారతీయులను, స్త్రీలను అణచివేస్తున్న బ్రాహ్మణ మతానికి వ్యతిరేకంగా వచ్చిన "బౌద్ధ ధర్మాన్ని" ఎదుర్కొనడానికై ప్రముఖ బ్రాహ్మణ పండితుడు మనువు చేసిన రెండు కుట్రలను డా॥ అంబేద్కర్ పరిశోధించి వెలికి తీశారు. ఒకటి, స్త్రీలగూర్చి సాంఘికంగా చెలామణిలో ఉన్న కట్టుబాట్లను ఒక రాజ్య చట్టంగా (Law of the State) మార్చడం. రెండు, కుటుంబ వ్యవస్థలోకి బౌద్ధం చొచ్చుకొనకుండా నిరోధించాలంటే స్త్రీలపై అసమానత్వపు ఆంక్షలు విధించి తద్వారా స్త్రీలు ఆదరిస్తున్న బౌద్ధాన్ని పెడ్పతీయాలన్న కుట్ర ఈ పరిశోధనా ఫలితాలు అత్యంత ప్రాముఖ్యత కలవి.

ఈ అనువాదం చదివేముందు పాఠకులు గుర్తుంచుకోవలసిన విషయం—ఇప్పటికి 2,500 ఏళ్ళ క్రితం భారతదేశంలో జరిగిన చరిత్ర గురించి ఈ వ్యాసం ప్రస్తావిస్తోంది. అప్పటికి విదేశాలనుండి మన దేశానికి వచ్చిన 'ఆర్యమతం' ఇంకా హిందూమతంగా రూపొందలేదు. బ్రాహ్మణులు రాజకీయ, సాంస్కృతిక అధికారాన్ని చలాయిస్తున్నారు. 'బ్రాహ్మణ అధికారంతో ఉన్న ఆర్యసమాజం' శూద్రులను, స్త్రీలను క్రూరంగా హింసిస్తున్న కాలం. అప్పటికి 'సన్యాసం' అనే

భావం ఇంకా రాలేదు. వేదాలు ప్రామాణికంగా ఉన్నాయి. ఉపని:
లను ఇంకా ఆదర్శంగా స్వీకరించటానికి బ్రాహ్మణులు సిద్ధంగా లే
ఆ స్థితిలో వచ్చిన 'బౌద్ధం' పరివ్రాజక దీక్ష (సన్యాసాన్ని)ని ప్ర
పెట్టి "వ్యక్తి స్వార్థాన్ని, వ్యక్తిగత ఆస్తిని" విడనాడాలని బోధించి
ఆ బౌద్ధ సాధువుల 'త్యాగాన్ని, ఆత్మార్పణను, బోధలను' గౌరవిం
భారతప్రజలు బౌద్ధంపట్ల ఆకర్షితులయ్యారు. ఆర్యమతాన్ని ద్వేషించా
దీనితో కంగారుపడ్డ బ్రాహ్మణులు బౌద్ధాన్ని దెబ్బతీసే కుట్రలు ప్రా
రంభించారు. రాజ్యాన్ని చేజిక్కించుకొని, బౌద్ధంలోకి దొంగదాట
దూరి బయటనుండి రకరకాలుగా బౌద్ధాన్ని దెబ్బతీశారు. చివ
అసలు బౌద్ధధర్మం, హిందూమతంలో భాగమని, బుద్ధుడు 'దశా:
రాల్లో' ఒకడని కట్టుకథలుకూడా అల్లారు. అటువంటి బౌద్ధశత్రువుల
ప్రముఖుడు మనువు. ఈ మనువు "స్వేచ్ఛాయుతమైన ఆలోచనకు, ఆ
చకు బద్ధశత్రువు!" తరువాతకాలంలో బౌద్ధందెబ్బకు 'హిందూమతం
మారిన 'ఆర్యమతానికి' సిద్ధాంత కర్తలు మనువు, కౌటిల్యుడు.
సిద్ధాంతాల్నే ఈనాడు "హిందూ మత ప్రవక్తలుగా" పోజు పెడుతు
R. S. S; B. J. P. వారు పాటిస్తున్నారు. ఉదారవాదులుగా నటిస్తు
కాంగ్రెస్‌వారూ ముసుగులో ఉన్న మనువులే. ఈనాటికీ స్త్రీల
వృద్ధికి, దళితుల (S. T; S. C; B. C. మైనార్టీల) అభ్యున్నతికి
'పయోముఖ విషకుంభాలే' ఆటంకంగా ఉన్నారు. స్త్రీలు ఉద్యోగ
చేయకూడదని, ఇళ్ళల్లోనే ఉండాలని ప్రకటన చేసిన సుప్రీంకోర్టు
జస్టిస్ రంగనాథ మిశ్రాకూడా ఈ 'బ్రాహ్మణ మనువు' యొక్క
సుడే. ఈనాటికీ మనలను పరిపాలిస్తుంది "మనువు, కౌటిల్యు"ల సై
తిక వారసులే. "స్వేచ్ఛకు, సమానత్వానికి" బద్ధశత్రువైన మన
స్త్రీలపై విధించిన ఆంక్షలు ఈనాటికీ కొనసాగుతున్నాయి అని 'నా
మూర్తి' మిశ్రా ప్రకటన మనకు తెలుపుతోంది. ఈ హిందూ ·

సూత్రాలు శారీరకంగానే కాక మానసికంగా కూడా స్త్రీని బానిసను చేశాయి.

ఈ చారిత్రక అంశాలను, వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అనువాదాన్ని పాఠకులు చదవగలరని ఆశిస్తున్నాను. "బ్రాహ్మణిజం, కేపిటలిజం" ఈ రెండూ "పీడితులకు అగర్భశత్రువులు" అన్న అంబేద్కర్ సిద్ధాంతాన్ని మననం చేసుకొంటూ స్త్రీ విముక్తి ఉద్యమకారులు హిందూ స్త్రీల అధోగతికి కారణమైన బ్రాహ్మణ (అ) ధర్మాన్ని సమూలంగా నాశనం చేసేందుకు మొట్టమొదటగా ఉద్యుక్తులవ్వాలి. హిందూ (అ)ధర్మ సూత్రాలను, శాస్త్రాలను డైనమైట్లతో పేల్చాలని అంబేద్కర్ అందుకే అన్నారు. ఇది ఈనాడు "నిజంగా స్త్రీ విముక్తిని" కోరుకునే ఉద్యమాలపై, ఉద్యమకారులపై ఉన్న ప్రధాన కర్తవ్యం. ఈ పుస్తకాన్ని అనువాదం చేయటం వెనుక ఉన్న ఆశయమిదే.

బ్రాహ్మణుల అధికార భాషగా ఉన్న మృతప్రాయమైన "సంస్కృతం"లో కాకుండా బౌద్ధ సాహిత్యం, సంస్కృతి ప్రజాభాషయైన పాళీభాషలో కొనసాగింది. భిక్షులు, భిక్షుణిలు, ధమ్మం మొదలైనవి పాళీభాష పదాలు. పిటకాలు, నికాయలు, థేరి-థేరా గాథలు, జాతకకథలు మొ॥ బౌద్ధ సాహిత్య (ధర్మ) గ్రంథాలు. వినయం అంటే 'బౌద్ధ డిసిప్లిన్' అని అర్థం పాఠకులు గమనించగలరు.

ఈ పుస్తక అనువాదంలో సహకరించిన శ్రీమతి లీలాకుమారి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పుస్తకాన్ని ప్రచారంలోకి తీసుకురావడానికి సహకరిస్తున్న మంగళగిరి 'ఆడవాళ్ళ హక్కుల సంఘం' సంస్థకు, అంబేద్కర్ సిద్ధాంతాన్ని పల్లెల్లో ఉన్న స్త్రీలకు అందించడానికై, స్త్రీ విముక్తికై కృషిచేస్తున్న ఆడవాళ్ళ

హక్కుల సంఘం ఉద్యమకారులు సిస్టర్స్ వటీనా, ఆల్ఫోన్సా, మరియం, అరుణ గార్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నిరంతరం మమ్మల్ని ప్రోత్సహిస్తూ తన చేయూతనిచ్చి సహాయ సహకారాలందిస్తున్న ఆంధ్రా జెసూట్ ప్రొవిన్షియల్ ఫా. ఎ. యక్స్. జె. రోస్కో, ఎస్. జె. గార్కి, ఆంధ్రా జెసూట్ సోషల్ యాక్షన్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మాన్యుయేలు S. J. గారికి, ఫాదర్ కుళందై రాజు R. J. గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను. ఈ పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్ది రూపుతెచ్చిన లోకాయత ప్రింటర్స్ శ్రీ రాఘవరాజు, సుధాకర్ గార్లకు నా కృతజ్ఞతలు.

కవర్ మీద అంబేద్కర్ చిత్రాన్ని గీసి ఇచ్చిన 'మోహన్' గార్కి, ఈ పుస్తకాన్ని ప్రచురిస్తున్న 'దళిత స్త్రీ సాహిత్య పరిషత్' వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

మీ

దుర్గం సుబ్బారావు

## అంకితం

దళిత ఉద్యమానికి స్ఫూర్తి, కారంచేడు దళిత

మారణకాండ ప్రత్యక్ష సాక్షి

'ఆలీసమ్మ'కు అంకితం

# హిందూ స్త్రీల ఉన్నతి-అధోగతి

"హైందవం మరియు బౌద్ధంలో స్త్రీలయొక్క స్థానం" అని లామా గోవింద వ్రాసిన వ్యాసం 1950, మార్చినెల 'మహాబోధి' పత్రికలో వచ్చింది. "భారతదేశంలో స్త్రీల అధోగతికి బుద్ధుని బోధనే" కారణమని ఆరోపిస్తూ 1950, జనవరి 21వ తేదీ 'ఈవ్స్ వీక్లీ'లో వచ్చిన వ్యాసాన్ని ఖండిస్తూ లామా గోవింద తన వ్యాసం రాశారు. బుద్ధునిపై చేసిన ఆరోపణలను వ్యతిరేకించి ప్రతి బౌద్ధుడూ చేయవలసిన పనినే లామా గోవిందకూడా చేశారు కాని అక్కడితో ఆగకూడదు. బుద్ధునిపై ఇటువంటి ఆరోపణలు చేయడం ఇదే మొదటిసారి కాదు బుద్ధుని గొప్పతనాన్ని సహించలేనివారు కొంతమంది ఈ ఆరోపణలు తరచూ చేస్తున్నారు. పదేపదే బుద్ధునిపై వస్తున్న ఆరోపణల పునాదిని విశదంగా పరిశీలించడానికై ఈ విషయంపై మనం మొదలంటా పరిశోధించవలసిన అవసరం ఉంది. అత్యంత దుర్మార్గమైన, హేయమైన ఈ ఆరోపణలను 'మహాబోధి' పాఠకులు పరిశీలించి త్రిప్పికొడతారని నేను ఆశిస్తున్నాను.

కేవలం రెండే రెండు ఆధారాలతో బుద్ధునిపై గల ఆరోపణలను సమర్థించవచ్చు (బౌద్ధ వ్యతిరేకుల దృష్టిలో)—

ఆనందుడు వేసిన ప్రశ్నకు బుద్ధుడు సమాధానం చెప్పాడని చెప్తున్న సమాధానం ఆధారంగా బౌద్ధ వ్యతిరేకులు చేస్తున్న ఆరోపణ

లకు మొదటి ఆధారం (5వ అధ్యాయం, మహాపరి నిర్వాణ సుత్త).
ఈ విధంగా ఉంది.

"9. స్త్రీల విషయంలో మనం ఎలా ప్రవర్తించాలి (ఆనం
అడిగారు)
వారిని చూడకుండా, ఆనందా.
కానీ వారిని చూడవలసివస్తే,
మనమేం చేయాలి?
మాట్లాడకూడదు, ఆనందా.
ఒకవేళ వారు మనతో మాట్లాడవలసివస్తే
ప్రభూ, అప్పుడు మనమేంచేయాలి.
అత్యంత జాగ్రత్తగా ప్రవర్తించాలి, ఆనందా."

ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ప్రచురించిన "మహాపరి ని
సుత్త"పుస్తకంలో ఈ ప్రశ్నలన్నాయనడంలో ఎటువంటి సందేహ
లేదు. ఈ 'భాగం' పుస్తకంలో ఉన్నదా? లేదా అన్నది అ
విషయం కాదు. ఈ 'భాగం' ఆధారంగా వారి వాదన ప్రారంభించే
అసలు ఈ భాగం నిజమైనదా లేక భిక్కులు (పాళీభాషలో బౌద్ధ
ప్రుల పేరు) తరువాత కాలంలో అక్రమంగా చేర్చినదా (ప్రక్షి
చేసినదా?) అన్నదే అసలు విషయం.

బౌద్ధ సంఘారామాల ఆదర్శాలను సాధించే 'సంఘ భావా
గజిబిజి చేసి, తమ ఇష్టానుసారంగా మార్చి "నిజమైన బౌద్ధ ఆలో
లకు" వ్యతిరేకమైన బ్రాహ్మణ భావాలను అందులో పూర్తిగా చొప్పి
వాటి రూపు మార్చి పూర్తిగా పురాణగాధల వలువలతో చుట్ట
ఈనాటి "సుత్త పిటకాన్ని" చూసి "బుద్ధుని ప్రధాన బోధల సారాం

తెలిసినవారందరూ దిగ్భ్రాంతి చెందుతారు. ప్రసిద్ధ బౌద్ధపండితులు రైస్ డేవిడ్స్ వలె ఆశ్చర్యం చెంది ఈమాట అనక తప్పదు.

"ఈ సుత్తపిటకపు పుస్తక పుటంలో గౌతముడెక్కడున్నాడు? తరతరాలనుంచీ బౌద్ధ బోధలను కథలు కథలుగా చెబుతున్న కథకులు, కేవలం భిన్న విషయాలను గుర్తుతెచ్చుకొని బోధిస్తున్న బోధకులు, చాలాకాలంనుంచీ మౌలికంగా వస్తున్న విషయాలను సేకరించి విరూపంగా గ్రంథస్థం చేసిన సంపాదకులు - వీరందరూ నిజమైన బౌద్ధ బోధలను ఎంతవరకూ చక్కగా లేక గజిబిజిగా తయారుచేశారు? ఈ కథకులు, ఉపాధ్యాయులు, సంపాదకులు వీరందరూ తమ జీవిత ఆదర్శాలను మిగిలిన ప్రపంచానికి భిన్నంగా ఎంచుకున్నవారు, పైగా ఎక్కువమంది తమకి ప్రపంచంతో సంబంధం లేదనీ, తామీ ప్రపంచానికి చెందినవారము కామనీ విశ్వసించేవారు. కాబట్టి ఇటువంటి "అపభ్రంశపు మధ్యకాలం" ద్వారా బుద్ధుని బోధలను చదివిన వ్యక్తి ఏ బోధలు నిజమైనవో, తప్పుదారినవో అర్థం చేసుకోవడం చాలా కష్టం"—

కాబట్టి ఈ భాగం తరువాత కాలంలో భిక్కులు దొంగతనంగా చేర్చినదిగా భావించడం అతిశయోక్తి కాదు. మొదటగా చూస్తే, బుద్ధుడు చనిపోయిన 400 సంవత్సరాలవరకూ సుత్తపిటకాన్ని రాయలేదు. రెండవది, బౌద్ధపిటకాలను బౌద్ధ సన్యాసులకోసం, బౌద్ధ సన్యాస సంపాదకులే సంకలనంచేసి రాశారు. "బుద్ధుడు చెప్పాడంటున్న ఈ మాట" బౌద్ధసన్యాసుల బ్రహ్మచర్యానికి చాలా అనుకూలం కాబట్టి ఈ

---

'కిండ్రెడ్ సేయింగ్స్'కు ముందుమాట (xiii), వాల్యూమ్-II

మాటను ఎవరో ఒక బౌద్ధసన్యాస సంపాదకుడు పొంగకవంగా త-
కాలంలో చేర్చారనడం అసాధారణమైనదేమీ కాదు.

ఈ భాగం బుద్ధుని తరువాత కాలంలో చేర్చబడింది అనే
మనకో రెండు ఆధారాలు ఉన్నాయి.

1 ఈ సుత్త పిటకపు ఉపోద్ఘాతపు వరుస గమనిస్తే (దీఘనికా
72వ పేజీ, 2వ భాగం, S. B. B. సిరీస్-డేవిడ్స్) ఈ
కంలో ఉన్న ఎక్కువ భాగాలు మిగిలిన సుత్త పిటకాల్లో
ఉండటం మనం గమనించవచ్చు. ఈ పిటకంలోని చాలాభా
మిగిలిన పిటకాల్లో ఉండగా "బుద్ధుడు చెప్పాడంటున్న పై భా
మాత్రం మిగిలిన పిటకాల్లో లేకపోవడం మనం గమనిం
ముఖ్యవిషయం.

2. ఈ సుత్తపిటకపు ఉపోద్ఘాతం యొక్క 38వ పేజీలో (S.B
ప్రచురించిన 11వ వాల్యూమ్ డేవిడ్స్), ఈ పిటకంయొ
చైనా అనువాదం కూడా ఉందని రాశారు. కానీ చైనా
వాదంలో "పైన పేర్కొన్న భాగం" లేదు.

మనం ఇంకా ముందుకు వెళ్ళి సాధ్యాసాధ్యాలను పరిశీలి
ఆనందుడు ఈ ప్రశ్న అడగడానికి కారణమేమైనా ఉందా? బుద్ధుడికి స్త్రీ
గంసంబంధాలు తెలిసే ఆనందుడీప్రశ్న వేశాడా ? అని ప్రశ్నించుకు
ఇటువంటి ప్రశ్న ఆనందుడు అడగడని, అడిగినా బుద్ధుడు అ
ధానం ఇవ్వడని అనటానికి చాలా సాక్ష్యాధారాలు ఉన్నాయి మి
పిటకాల్లోని బుద్ధ, ఆనందుల ప్రవర్తన (స్త్రీలపట్ల) గనుక పరిశీ
శీలిస్తే ఆ పిటకాల్లో (స్త్రీలపట్ల) వారి ప్రవర్తనకు, ఇటువంటి 'ప్ర
సమాధానం' రావడానికి మధ్య చాలా వైరుధ్యం కనబడుతుంది.

ఆనందుడు ఈ ప్రశ్న అడగవలసిన అవసరం ఏమైనా ఉందా అని చూసేముందు 'మహాపరి నిర్వాణ సుత్త' లోని అదే అధ్యాయాన్ని పరిశీలిస్తే పైన పేర్కొన్న వాటిలో కొన్ని గాథలు తొలగించారని, ఆనందుడు ఎంత మంచివాడో, అందరూ అతన్ని ఎంతగా ప్రేమిస్తారో బుద్ధుడు చెప్పిన మాటలనిబట్టి మనం గమనించాలి

"16. సంఘస్థులారా, ఆనందునిలో నాలుగు గొప్ప, మంచి గుణా లున్నాయి.

* * * *

సంఘస్థులారా, మన సంఘశ్రేణుల్లో (Brethern of Order) ఎవరైనా ఆనందుణ్ణి సందర్శిస్తే, అతన్ని చూడటంతోనే సంతో షిస్తారు; ఆనందుడు వారికి సత్యాన్ని బోధిస్తే ఆ ప్రసంగంతో వారు ఆనందిస్తారు; మన సంఘస్థులు ఆనందుని మౌనంతో విచారవదనులౌతారు.

'సంఘస్థులారా, మన బౌద్ధశ్రేణి సన్యాసినులు (సహోదరీ మణులు)....లేక పురుషభక్తులు....లేక స్త్రీ భక్తులు ఆనందుని చూస్తే; ఒకవేళ ఆనందుడు వారికి సత్యాన్ని బోధిస్తే, ఆ ప్రసం గంతో వారు సంతోషిస్తారు; ఒకవేళ మన సన్యాసినులు విచా రంగా ఉంటే దాని అర్థం ఆనందుడు మౌనంగా ఉన్నాడని.'

దీన్నిబట్టి బౌద్ధశ్రేణికి చెందిన మత సన్యాసినులను బౌద్ధశ్రేణికి చెందని స్త్రీ భక్తులను (మతవాసులు కానివారు) ఆనందుడు కలుస్తూ ఉండే వాడన్న విషయం స్పష్టమౌతుంది. స్త్రీలను ఆనందుడు చూసేవాడు, కలిసేవాడు, మాట్లాడేవాడు. అటువంటప్పుడు ఆనందుడు ఈ ప్రశ్న ఎందుకడుగుతాడు? ఆనందుడు స్త్రీలతో కలిసి మాట్లాడేవాడని బుద్ధునికి

తెలుసు. బుద్ధుడు అందుకు అభ్యంతరపెట్టలేదు కనుక స్త్రీలను నిషేధించాలని, వారితో అన్నిరకాల సంబంధాలను తెంచుకోవాలని బుద్ధుడు ఎందుకు అంటాడు? కనుక ఈ భాగం అంతా అసహజమైనదని, తరువాతి కాలంలో భిక్షువులు దొంగతనంగా చేర్చిందని అర్థమౌతుంది.

మహాపరి నిర్వాణ సుత్తంలో వ్రాసిన ఈ భాగంతో విభేదించే మరొక సంఘటనకూడా ఆనందుని జీవితంలో జరిగింది. అందరికీ తెలిసినట్లుగానే, మొదటి సంగీతి (ప్రథమ బౌద్ధ మహాసభ) ఆనందునిపై అయిదు ఆరోపణలు చేసింది. అవి—

(1) బౌద్ధ విషయాల్లో ఏవి తక్కువ ప్రాధాన్యత కలిగినవో, సంఘం వేటిని మార్చడానికి బుద్ధుడు అధికారమిచ్చాడో అడగటంలో ఆనందుడు విఫలమయ్యాడు.

(2) బుద్ధుని అంగవస్త్రాలను కుడుతూ ధ్యానించవలసిన సమయంలో వాటిని ధరించాడు.

(3) బుద్ధుని మరణానంతరం (నిర్వాణానంతరం) మొదటగా స్త్రీలు ఆ దేహాన్ని సందర్శించడానికి అనుమతిచ్చి, వారి కన్నీటితో బుద్ధుని దేహం తడవడానికి కారకుడయ్యాడు.

(4) కాలక్రమంలో మళ్ళీ మళ్ళీ పుట్టి జీవించమని (అపతాపాలెత్తమని - Live for a Cycle) బుద్ధుణ్ణి ఆనందుడు అడగలేదు.

(5) స్త్రీలు సంఘంలో చేరడానికి ఆనందుడే ముఖ్య సూత్రధారి, కారకుడు.

పై ఆరోపణ లన్నింటికీ ఆనందుడు తప్పు అంగీకరించాడు. అయితే ఆనందుడు తప్పు అంగీకరించాడా? లేదా అన్నది అసలు విషయంకాదు. కాని మూడవ ఆరోపణలో మనకు ఆసక్తి కలిగించే

విషయం ఒకటుంది. మహాపరి నిబ్బాన సుత్తలో బుద్ధుడిచ్చిన సలహా నిజంగా నిజమైతే, మొదటిగా స్త్రీల బుద్ధుని మృతదేహాన్ని సందర్శించడానికి ఆనందుడు ఎందుకు అంగీకరిస్తాడు? కొద్దిసేపటి క్రితమే బుద్ధుడిచ్చిన సలహాను కావాలని, తెలిసే ఆనందుడు తోసిపుచ్చాడా? కాదనేది సమాధానం, తద్వారా ఇప్పుడు బుద్ధునిపై చేసిన ఆరోపణగా చెప్పబడుతున్న సలహా అసలు బుద్ధుడివ్వలేదని స్పష్టమౌతుంది. ఒకవేళ బుద్ధుడు కనుక అటువంటి సలహా ఇచ్చివుంటే ఆనందుడు ఆ సలహాకు వ్యతిరేకంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవర్తించడు. కాబట్టి బుద్ధుడు స్త్రీలగురించిన ఈ సలహా ఇవ్వలేదనే హేతువు నిలబడుతోంది.

ఇప్పుడీ ప్రశ్నను బుద్ధునివైపునుండి పరిశీలిద్దాం. బుద్ధుడటువంటి సమాధానం ఇవ్వడం సహజమైనదేనా? అది పరిశీలిస్తే స్త్రీలపట్ల "బుద్ధుని ప్రవర్తనపై" మాత్రమే ఈ ప్రశ్నకు సమాధానం ఆధారపడి ఉంది. తాను ఆనందునికి చెప్పిన విధంగానే బుద్ధుడు స్త్రీలను కలసుకోవడం మానాడా? అసలు నిజాలేమిటి? అనేదే మనం తెలుసుకోవలసిన విషయం.

తక్షణమే మనకు రెండు ఉదాహరణలు స్ఫురిస్తాయి. అందులో ఒకటి "విశాఖ" గురించి. 'దానప్రముఖ' బిరుదు గల "విశాఖ", బుద్ధుని ఎనభై మంది ముఖ్య అనుచరులలో ఒక ముఖ్య శిష్యురాలు.

ఒక్కసారికూడా బుద్ధుని బోధ వినడానికి ఆమె రాలేదా? ఆమె సంఘారామంలో ప్రవేశించలేదా? అప్పుడు తను ఆనందునికి చెప్పినట్లుగానే బుద్ధుడు ఆమెతో ప్రవర్తించాడా? ఆ సమావేశంలో ఉన్న భిక్కులు ఆ సమయంలో ఏంచేశారు? సమావేశంనుండి వెళ్ళిపోయారా? (బుద్ధుడు సంఘారామంలో ప్రవేశించిన ఆమెకు ఉపదేశమిచ్చాడు. భిక్కులు అందుకు అంగీకరించారు—అను)

వైశాలిలోని ఆమ్రపాలి గురించి మనకు స్ఫురించేది రెండవ సంఘటన. ఆమె బుద్ధుని దర్శించి ఆయనను, బౌద్ధ సన్యాసులను తన ఇంటికి భోజనానికి ఆహ్వానించింది. ఆమ్రపాలి ఒక వేశ్య. వైశాలికెల్లా గొప్ప అందగత్తె. బుద్ధుడు, భిక్షువులు ఆమె ఆహ్వానాన్ని తిరస్కరించారా? లిచ్ఛవీ ప్రముఖుల ఆహ్వానాన్ని తిరస్కరించి, వారి క్రోధానికి గురైనా లెక్కచేయక వారు ఆమె ఇంటికి వెళ్ళి భోజనాన్ని స్వీకరించారు.

మిగిలిన ఉదాహరణలంత ముఖ్యమైనవి కావు. శ్రావస్తిలో ఉన్న బుద్ధునివద్దకు 'మహాప్రజాపతి గౌతమి' మరో ఐదువందలమంది దానమిచ్చే స్త్రీలను తీసుకువెళ్ళి బౌద్ధ సిద్ధాంతాన్ని, దీక్షను (Discipline) ఉపదేశించమని బుద్ధుని ప్రార్థించిందని "నందకోవద సుత్త"[1]లో ఉంది. బుద్ధుడు ఆ స్త్రీలనుండి పారిపోయాడా? (వారికి బుద్ధుడు ఉపదేశమిచ్చారు).

తన అందచందాలతో చీకటిని సైతం పట్టపగలుగా ప్రకాశింపచేయగల తజ్ఞన కుమార్తె 'కోకానంద' వైశాలిలోని మహావనంలో ఉన్న బుద్ధుని దర్శనానికి వచ్చేదని సంయుక్త నికాయం[2]లో ఉంది

మతపరమైన అనేకాంకొరకు మహారాజు ప్రసేనజిత్తు భార్య మల్లిక తరచూ బుద్ధుని దర్శనానికి వచ్చేదని అనేక పిటకాల్లో రాయబడి ఉంది.

ఈ ఉదాహరణలన్నీ చూస్తే బుద్ధుడు స్త్రీలను పరిత్యజించలేదని, స్త్రీలు బుద్ధునివద్దకు రావడానికి భయపడలేదని మనకు అర్థమౌతుంది

---

1 మజ్ఝిమ నికాయం, II, P 309 పేజీ.

2 మొదటి వాల్యూం 40వ పేజీ.

మానవ సహజ బలహీనతలవల్ల స్త్రీలను తరచూ చూడటంతో లొంగిపోతారన్న ఉద్దేశ్యంతో భిక్షువులు తరచూ సామాన్య భక్త కుటుంబాలను సందర్శించరాదని బుద్ధుడు సలహా1 ఇచ్చినమాట వాస్తవం. కానీ అటువంటి సందర్శనాలను బుద్ధుడు నిషేధించలేదు. అంతేకాక స్త్రీలపట్ల ఎటువంటి తిరస్కారాన్ని వ్యక్తం చేయలేదు.

బ్రహ్మచర్యాన్ని పాటించడంపట్ల బుద్ధుడు నిష్ఠగా ఉండేవాడు. బుద్ధుని సొంతమాటల్లోనే చెప్పాలంటే2 "స్త్రీలు బ్రహ్మచర్య జీవనాన్ని నొప్పిస్తారు" అనే సత్యంపట్ల ఆయన జాగరూకుడై ఉండేవాడు. కానీ బుద్ధుడిచ్చిన సలహా ఏమిటి? స్త్రీలతో అన్నిరకాల సంబంధాలను తిరస్కరించాలని బుద్ధుడు సలహా ఇచ్చాడా? లేదు. బుద్ధుడు అటువంటి నిషేధాన్నేమీ విధించలేదు. బుద్ధుడు అటువంటిపనేమీచేయకుండా స్త్రీలను చూచినప్పుడల్లా మీ సొంత తల్లి, చెల్లి, కూతుర్లవలె వారినీ తల్లీ, చెల్లీ, కూతురు3 అనే భావంతో సంబోధించమని భిక్షువులకు చెప్పారు.

స్త్రీలు బౌద్ధసంఘంలో చేరి భిక్షుణీ సంఘాన్ని ఏర్పరచడాన్ని బుద్ధుడు వ్యతిరేకించాడని, (ఆ తరువాత కాలంలో బుద్ధుడు స్త్రీసంఘాన్ని అంగీకరించినప్పటికీ) భిక్షుణీసంఘం భిక్షు సంఘాదేశాలకు లోబడి పనిచేయాలని చెప్పాడని - బుద్ధుని వ్యతిరేకులు తమ ఆరోపణల్ని సమర్థించుకొనడానికై రెండవ ప్రయత్నం చేస్తున్నారు. మళ్ళీ అప్పటి పరిస్థితుల గూర్చిన చక్కటి విశ్లేషణ ఇక్కడ మనకు చాలా అవసరం. పరివ్రాజకదీక్ష (బౌద్ధసన్యాస దీక్ష)ని స్వీకరించడానికి 'మహాప్రజాపతి' వెలిబుచ్చిన కోర్కెను బుద్ధుడెందుకు వ్యతిరేకించాడు? సమాజంలో స్త్రీలు తక్కువవర్గానికి చెందినవారు కాబట్టి వారిని "సంఘంలో" చేర్చ

---

1 అంగుత్తర నికాయం III, 190వ పేజీ.

2 సంయుక్త నికాయం I - 53 పేజీ.

3 కింద్రెడ్ సేయింగ్స్ IV పేజీ - 68.

కోవడంవల్ల బౌద్ధ సంఘ ప్రతిష్ఠ దిగజారుతుందన్న ఉద్దేశ్యంతో ఆయన వ్యతిరేకించారా? లేక మేధోపరంగా, నైతికంగా స్త్రీలు బలహీనులు కాబట్టి వారు బౌద్ధ సిద్ధాంతాన్ని, దీక్షను తెలుసుకోలేరన్న ఉద్దేశ్యంతో ఆయన వ్యతిరేకించారా? బుద్ధుణ్ణి ఈ రెండవ ప్రశ్న ఆనందుడు తప్పక అడిగి ఉంటారు. ఎటువంటి సందేహమూ, వివాదానికీ తావులేకుండా బుద్ధుడు సమాధానమిచ్చారు. స్త్రీలు తన సిద్ధాంతాన్ని, దీక్షను తెలుసుకోగలరని, స్త్రీలకు పరివ్రాజక దీక్ష ఇవ్వడానికి తను తిరస్కరించడానికి అది కారణంకాదని బుద్ధుడన్నాడు. మేధోపరంగా, నైతికంగా స్త్రీలు పురుషులకంటే తక్కువ కాదని బుద్ధుడు భావించినట్లు మనకు అర్థమౌతుంది. అందువల్ల స్త్రీలు తక్కువవారని, వారి ప్రవేశం సంఘ ప్రతిష్ఠను దిగజారుస్తుందని బుద్ధుడు భావించాడని పేర్కొనే వాదన పసలేనిదిగా ఉంటుంది. ఒకవేళ అదే బుద్ధుని ఆలోచన అయితే అసలేనాటికీ స్త్రీలను సంఘంలోకి బుద్ధుడు అనుమతించేవాడు కాదు. (బుద్ధుడు స్త్రీలకు సంఘ దీక్ష అనుమతించాడు—అను)

భిక్కుణీసంఘం భిక్కుసంఘానికి లోబడి ఉండాలని బుద్ధుడు నిర్ణయించారన్న వాదనకు ఆ ప్రశ్నే సమాధానం ఈ అమరికలో ఎక్కువ, తక్కువ అనే తలంపేమీ లేదు. మొత్తంగా 'ఆచరణాత్మక స్వభావం' మాత్రమే ఈ అమరిక వెనుక ఉన్న తలంపు. స్త్రీలను పరివ్రాజకులుగా (బౌద్ధ సన్యాసినులుగా - నన్స్) చేర్చుకునే క్రమంలో బుద్ధుడు రెండు ప్రశ్నలను ఎదుర్కొన్నాడు. స్త్రీలకు, పురుషులకు ఒకే సంఘం ఉండాలా? లేదా? అనే ప్రశ్నకు రెండు విడివిడి సంఘాలుండాలని బుద్ధుడు నిశ్చయించారు. స్త్రీ, పురుష పరివ్రాజకులు ఒకేచోట ఉంటే వారు బ్రహ్మచర్యాన్ని పాటించలేరని బుద్ధుడు భయపడ్డారు. అందుకే రెండు విడి సంస్థలను పెట్టి స్త్రీ, పురుషుల మధ్య దూరాన్నుంచి అప్పుడే స్త్రీలను చేర్చుకోవాలని బుద్ధుడు భావించారు. రెండు విడి

సంస్థలను స్థాపించాలనుకున్న బుద్ధునికి మరో ప్రశ్న ఎదురయ్యింది. ఒకవేళ రెండు విడి సంస్థలున్నట్లయితే (స్త్రీ - పురుషులకు) అవి రెండూ స్వతంత్ర సంస్థలుగా ఉండాలా? లేక వాటిమధ్య ఏదైనా సంబంధం ఉండాలా?

మొదటి సమస్యలో స్త్రీలకు ప్రత్యేక సంఘాలుండాలనే దానికంటే మంచి నిర్ణయం వేరొకటిలేదు. రెండు సంఘాలూ బ్రహ్మచర్యాన్ని పాటించాలి కాబట్టి ఈ నిర్ణయం తప్పనిసరి. పురుషుల, స్త్రీల జీవితాల్లో 'లైంగిక విషయం' ఒక గొప్ప శక్తిగా పనిచేస్తుందని బుద్ధునికి తెలుసు. బుద్ధుని మాటల్లోనే చెప్పాలంటే పురుషుని స్త్రీకి, స్త్రీని పురుషునికి కట్టి ఉంచే శక్తి లైంగిక విషయానికుంది. లైంగిక విషయానికి గనుక పూర్తి అవకాశాన్నిస్తే, ఆ శక్తిముందు బ్రహ్మచర్యం ఒక్క నిముషం కూడా నిలవదు. కనుక బ్రహ్మచర్యాన్ని కాపాడటానికి రెండు విడి సంఘాలను బుద్ధుడు ఏర్పరచాడు.

రెండవ సమస్యను తీసుకుంటే: బుద్ధుడు తీసుకున్న నిర్ణయం కంటే సాధ్యమైన, సబబైన నిర్ణయం మరొకటి ఉంటుందా? బుద్ధుని ప్రవేశించిన స్త్రీలు అనుభవం లేనివారు (Raw Woman). బౌద్ధ సిద్ధాంతంలో, దీక్ష నియమాల్లో వారు ఇంకా శిక్షణ పొందాలి. ఈ పనిని ఎవరు చేయాలి? ఈ పనిని బుద్ధుడు ఎవరికి అప్పగించాలి? తన బౌద్ధ శ్రేణుల్లోని పురుషభిక్కులే ఈ పని చేయాలి. అప్పటికే వారు బౌద్ధ సిద్ధాంతాన్ని, దీక్ష నియమాలను నేర్చుకొని ఉన్నారు. అందుకనే బుద్ధుడు ఆవిధంగా చేశాడు. భిక్కుణులకు భిక్కులు బోధించే విషయంలో వారి మధ్య ఉన్న సంబంధాన్ని ఎట్లా నిర్వచించాలి? ఇది తప్పక అడగవలసిన ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం తెలియకుండా భిక్కుణీ సంఘం భిక్కు సంఘానికి లోబడి ఉండటాన్ని మనం అర్థం చేసుకోలేం. భిక్కుణులకు శిక్షణ ఇచ్చే పనిని భిక్కులకు అప్పగించడం వల్ల

వారిమధ్య సంబంధం గురు శిష్య సంబంధమయ్యుండవన్నది మనకు తట్టే సరైన సమాధానం. ఈ గురు శిష్యుల సంబంధంలో గురువుకు కొంత అధికారం, శిష్యులు గురువుకు కొంత లోబడడం ఉండదా? ఇంతకంటే బుద్ధుడు చేసిందేముంది?

ఈసందర్భంగా క్రైస్తవ చర్చిలో మొనాస్టరీలకు (పురుష సన్యాసుల మఠానికి), నన్నరీలకు (స్త్రీ సన్యాసి మఠాలకు) గల సంబంధాన్ని మనం పోల్చుకోవడం చాలా అవసరం. నన్నరీలు, మొనాస్టరీలకు లోబడి ఉండడంలేదా? అవును అలాగే జరుగుతున్నది.1 అందుకని క్రైస్తవం స్త్రీలను తక్కువచూపు చూస్తుందని ఎవరన్నా అంటున్నారా? మరైతే భిక్కులు, భిక్కుణిల మధ్య సంబంధాల అమలుకై బుద్ధుడు ఏర్పరచిన ఏర్పాటును మాత్రం ఇంకొక విధంగా ఎందుకు వ్యాఖ్యానించాలి?

సుత్తపిటకానికి సంబంధించినంతవరకు బుద్ధుడు స్త్రీ వ్యతిరేకతతో ఉన్నారని, స్త్రీలపట్ల జాగ్రత్తగా ఉండమని పురుషులను హెచ్చరించారని ఆరోపణలు చేయడానికి ఎటువంటి ఆస్కారమూ లేదు.

---

1. క్యాథలిక్ ఎన్‌సైక్లోపీడియా (11వ వాల్యూం) లో "నన్స్" అనే వ్యాసం చూడండి - పేజీ 164.

# II

అయా ప్రత్యేకన సంఘటనలను వదిలిపెట్టి అసలు మొత్తంగా స్త్రీల పట్ల బుద్ధుడి వైఖరిని మనం పరిశీలిద్దాం. బుద్ధుడు స్త్రీలను తక్కువగా పరిగణించాడా? బౌద్ధ సాహిత్యంలో స్త్రీలగూర్చి బుద్ధుడు ప్రస్తావించిన అన్నిసార్లూ వారిని హీనంగా పరిగణించక, స్త్రీగౌరవాన్ని ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నించాడని, ఆ సాహిత్యం చదివినవారికి అర్థం అవుతుందని నేను అనుకుంటున్నాను. ఈ దృక్పథాన్ని సమర్థించడానికి నేను కొన్ని ఉదాహరణలిస్తాను.

భారతదేశంలోని ప్రజలు అనాదికాలంనుండీ ఆడపిల్ల పుట్టడం పెద్ద విపత్కరంగా భావిస్తారు. బుద్ధుడుకూడా ఈ అభిప్రాయంలోనే ఉన్నాడా? అది పరిశీలిస్తే ప్రసేనజిత్తు మహారాజుకిచ్చిన సలహా ప్రకారం ఈ విషయంపట్ల సనాతన అభిప్రాయాలకు భిన్నమైన అభిప్రాయాలు బుద్ధునికున్నాయని స్పష్టమౌతుంది. శ్రావస్తిలోని జేత వనంలో ఉన్న బుద్ధుణ్ణి ఒకసారి ప్రసేనజిత్తు రాజు సందర్శించాడు. రాజభవనంనుండి వచ్చిన వార్తాహరుడు, మహారాణి మల్లిక స్త్రీశిశువుకు జన్మనిచ్చిందని వార్త చెప్పాడు. ఈ విషయం వినగానే రాజు కళవళపడి విచారవదనుడయ్యాడు. ఇది గమనించిన బుద్ధుడు రాజును కారణమడి గాడు. రాజు విషయం చెప్పగానే బుద్ధుడు ఇలా అన్నాడు.1 "ఎందుకని

1. సంయుక్త నికాయ 1వ వాల్యూం, పేజీ - 110.

విచారిస్తావు? ఒక స్త్రీ శిశువు అన్ని విషయములలో మగబిడ్డకంటే మేలైనది. ఆమె తెలివిగా, నీతిగా పెరుగుతుంది....ఆమె కనే బిడ్డ గొప్ప పనులు చేసి గొప్ప రాజ్యాల్ని పరిపాలిస్తుంది...." అని ఉపదేశించాడు.

ఒక సందర్భంలో భిక్షులు, కొన్ని కుటుంబాలు వృద్ధిచెంది, మరికొన్ని ఎందుకు క్షీణిస్తాయి? అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు బుద్ధుడు భిక్షులకు ఈవిధంగా సమాధానమిచ్చాడు1—

భిక్షులారా, గొప్ప ఆస్తులు కలిగిన కుటుంబాలేవైనా ఎక్కువ కాలం నిలువలేవు. ఎందుకంటే, వారు పోగొట్టుకున్నదాన్ని వారు కోరుకోరు, క్షీణించినదాన్ని బాగుచేయరు, మితిమీరి తింటారు, తాగుతారు, నీతిలేని పురుషుడికి లేక స్త్రీకి అధికారమిస్తారు. ఏ కుటుంబాలైతే.... ఎక్కువకాలం నిలువవో, అందుకు ఈ నాలుగుకానీ ఏదో ఒకటిగానీ కారణం "

ఏ కుటుంబాలైతే, భిక్షులారా, ఎక్కువకాలం నిలుస్తాయో, అందుకు కారణం, వారు ఏదైతే పోయిందో దాన్ని కనుగొంటారు, క్షీణించినదాన్ని బాగుచేస్తారు, మితంగా తింటారు, తాగుతారు, నీతిగల స్త్రీని లేక పురుషుణ్ణి అధికారంలో ఉంచుతారు ఏ కుటుంబాలైతే.... ఎక్కువకాలం నిలుస్తాయో, అందుకు ఈ నాలుగూ లేక ఏదో ఒకటి కారణం.

ఏకచ్ఛత్రాధిపత్యం వచ్చినపుడు ఏమౌతుందో భిక్షులకు వివరిస్తూ బుద్ధుడు ఇలా చెప్పారు2—

2 అంగుత్తర నికాయ 2వ వాల్యూం, పేజీ 254-55.

1 అంగుత్తర నికాయ 5వ వాల్యూం, పేజీ - 83.

"ఏకచ్ఛత్రాధిపత్యం వచ్చినపుడు ఏడు నిధులు ఉంటాయి: చక్రనిధి, ఏనుగు, గుర్రం, రత్నం, స్త్రీ, గృహానికి తండ్రి, వారసుడు ఉంటారు."

ప్రపంచంలో స్త్రీ విలువను గూర్చి చెప్తూ మరొకచోట బుద్ధుడిలా అన్నాడు[1]—

"ప్రపంచంలో స్త్రీ అత్యుత్తమమైనది ఎందుకంటే (వ్యాఖ్యాత చేర్చినదాని ప్రకారం) ఆమె అత్యావశ్యమైన ఉపయోగం కలది. ఆమె నుండే బోధిసత్త్వులు, ప్రపంచ పాలకులు పుడతారు."

ఏ వ్యక్తి దృష్టిలోనైతే స్త్రీశిశువు జననం విచారించదగినది కాదో పైగా ఎంతో సంతోషించదగ్గ అంశమో, కుటుంబ వ్యవహారాల్లో స్త్రీ అధికారంవల్ల ఆ కుటుంబాలు పతనమవ్వక బాగుపడతాయన్న దృక్పథం ఎవరికైతే ఉందో, సత్సంఘంలో స్త్రీని ఒకరిగా చేర్చడానికి ఎవరైతే విముఖత చూపలేదో, ఒక మహోన్నత వ్యక్తిగా, ఉపయోగకరంగా ఎవరైతే స్త్రీని చూశారో - అటువంటి బుద్ధుణ్ణి స్త్రీద్వేషిగా, నీచంగా చిత్రీకరించడం సరైనదేనా! ధార్మికశక్తివల్ల బుద్ధునికున్న అభిప్రాయాల్లో ఇవన్నీ చాలా ఉన్నతమైన అభిప్రాయాలు. స్త్రీపట్ల వెలిబుచ్చిన ఈ అభిప్రాయాలు స్త్రీని తిరస్కారంగా, గేలిచేసే విధంగా ఉన్నాయని ఎవరైనా లెక్కించగలరా?

1. సంయుక్త నికాయ 1వ వాల్యూం, పేజీ - 62.

# III

భిక్షుణిలను, భిక్షుల అధికారంలో ఉంచినందుకు బుద్ధునిలో సామాజిక లోపాన్నెంచేవారు, స్త్రీలు సన్యాసం లేక పరివ్రాజకదీక్ష స్వీకరించడానికి ఒప్పుకోవడం ఎంత విప్లవాత్మకమైనదో తెలుసుకోలేకపోతున్నారు. బ్రాహ్మణ సిద్ధాంతం ప్రకారం స్త్రీలకు జ్ఞానాన్ని సంపాదించే హక్కులేదు. సన్యాసం అనే సమస్య వచ్చినపుడు వారు భారతీయ స్త్రీల పట్ల మరో తప్పు చేశారు. ఉపనిషత్తులను పవిత్రమైన సాహిత్యంగా ఎంచడానికి చాలాకాలం తిరస్కరించి, వేదాన్నే ఆరాధించిన బ్రాహ్మణులకు 'సన్యాసం' అనేది ఒక ఆదర్శం కాదని చరిత్రను బట్టి తెలుస్తోంది. ఉపనిషత్తుల ఆదర్శమే సన్యాసం. 'ఆత్మ బ్రహ్మ' అని తెలుసుకోవడమే సన్యాసపు చివరిమెట్టు అన్నది ఉపనిషత్ సిద్ధాంతం. సన్యాస జీవితానికి బ్రాహ్మలు బద్ధ వ్యతిరేకులు. చివరకు కొన్ని షరతులు విధించుకొని బ్రాహ్మలు లొంగవలసి వచ్చింది. స్త్రీలు (మరియు శూద్రులు) సన్యాసానికి అర్హులు కారన్నది ఆ షరతుల్లో ఒకటి.

స్త్రీలపట్ల బుద్ధుని వైఖరికి భిన్నమైన బ్రాహ్మల వైఖరిని అర్థం చేసుకోవడానికై, బ్రాహ్మలు స్త్రీలను సన్యాసంనుండి బహిష్కరించిన కారణం అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం. మనువు అందుకు చెప్పిన కారణం ఈ విధంగా ఉంది :-

IX 18. స్త్రీలకు వేదాలు చదివే హక్కులేదు. అందుకని వారి సంస్కారాలు (వైదిక క్రియలు) వేదమంత్రాలు లేకుండా

ఆచరిస్తారు. వేదాలు తెలుసుకునే హక్కు స్త్రీలకు లేనందు వల్ల వారికి మతపరిజ్ఞానం లేదు. వేద మంత్రోచ్ఛారణతో పాపాలు తొలగుతాయి. వేదమంత్రాలు చదవనందున స్త్రీలు అసత్యవంతులు.

మనువు, బుద్ధుని తరువాతి కాలంనాటివాడయినప్పటికీ, అతడు పాత ధర్మసూత్రాల్లోని స్త్రీపాతివ్రత్యప్రధానాన్నే ప్రవచించాడు. భారతీయస్త్రీలకు ఈ పై అది ఎంతో అగౌరవమైనది, నష్టకరమైనది. ఇది నష్టకరమైనది ఎందుకంటే ఎటువంటి సమర్థనా లేకుండానే, ప్రతి మానవునికీ జన్మ హక్కుగా ఉన్న "జ్ఞానసంపాదన" ఆమెకు తిరస్కరించబడింది. ఇది అవమానకరమైనది ఎందుకంటే జ్ఞానసంపాదనను తిరస్కరించిన తరువాత జ్ఞానతృష్ణ కలిగి ఉండటానికి ఆమె అశుద్ధురాలిగా (అపవిత్రురాలిగా), అసత్యవంతురాలిగా ప్రకటించబడింది. తద్వారా 'బ్రహ్మ'ను పొందడానికి మార్గంగా భావించే సన్యాసాన్ని స్వీకరించడానికి ఆమెను అనుమతించలేదు. స్త్రీ తన ఆత్మశక్తిని గుర్తించే హక్కును నిరాకరించడమే కాక ఎటువంటి ఆత్మశక్తికైనా (Spiritual potentiality) ఆమె అనర్హురాలని బ్రాహ్మణులు ప్రకటించారు.

ఇది స్త్రీలపట్ల అత్యంత హేయమైన, క్రూరమయిన ప్రవర్తన. దీనికి సాటి అయినదింకొకటిలేదు. ప్రొఫెసర్ మాక్స్‌ముల్లర్ చెప్పినట్లు "దైవానికి మానవుడు దూరంగా ఉన్నప్పటికీ, ఈ భూమిపై దేవునికి దగ్గరగా ఉన్నది మానవుడొక్కడే, మానవుని మించినది భూమిపై మరొకటిలేదు.1 పురుషుని విషయంలో ఇది నిజమే అయితే స్త్రీవల్లకూడా ఎందుకు వాస్తవంకాదు? ఈ ప్రశ్నకు బ్రాహ్మణులవద్ద సమాధానం లేదు.

---

1. మతంపై హిబ్బర్ట్ ఉపన్యాసాలు, పేజీ - 379.

స్త్రీలకు పరివ్రాజక జీవితాన్ని అంగీకరించడం ద్వారా బుద్ధుడు ఒకే ఒక దెబ్బతో ఈ రెండు తప్పులనూ తొలగించాడు. పురుషులతో సమానంగా స్త్రీలూ జ్ఞానాన్ని సంపాదించే హక్కును, తమ ఆత్మశక్తిని తెలుసుకొనే హక్కును బుద్ధుడు కల్పించాడు. భారత స్త్రీలకు ఇది విప్లవమే కాక విముక్తి కూడా. మాక్స్‌ముల్లర్ వాక్యాలను ఉటంకిస్తే[1]—

"చిట్టచివరకు పాత బ్రాహ్మణచట్టాల సంకెళ్ళు తెగిపోయాయి ఎందుకంటే వ్యక్తి స్వేచ్ఛాహక్కులను పరిరక్షించడం, మరీ ముఖ్యంగా అడవిలోవలె దట్టంగా సమాజంలో అడ్డుగా ఉన్న అటంకాలపై ధ్వజమెత్తే హక్కును గుర్తించడం, మనకు స్వేచ్ఛపట్ల కోరిక మొలకెత్తినపుడు సంపూర్ణ ఆధ్యాత్మిక స్వేచ్ఛతో కూడిన జీవితాన్ని గడిపే అవకాశం కలుగ చేయడం—వీటన్నిటినీ బౌద్ధం గుర్తించింది."

భిక్షుణీ సంఘాలపై భిక్షుసంఘాలకు ఆధిక్యతనిచ్చిన విషయంలో కళంకం ఉందనిపించినప్పటికీ, దానికంటే భారతీయ స్త్రీలకు బుద్ధుడు కల్పించిన స్వేచ్ఛ మరింత ముఖ్యమయినది, విలువైనది. ఇది ఉత్తుత్తి స్వేచ్ఛకాదు. స్త్రీలు ఎంతో ఆనందించి పాటలుపాడేటటువంటి స్వేచ్ఛ! "ఓ, ముమ్మాటికీ విజయమయిన స్వేచ్ఛ! ఓ, ఎంతో ప్రకాశంగా నేను స్వేచ్ఛగా ఉన్నాను...." అంటూ 'ముత్త'[2] అనే బ్రాహ్మణ యువతి (బౌద్ధ భిక్షుణి) పాడిన పాట ఇది. మరొక బ్రాహ్మణ యువతి, బౌద్ధ భిక్షుణి అయిన "మెట్టిక" ఈవిధంగా పాడింది— "....ఈ రాతిపై నేను కూర్చున్నాను. స్వేచ్ఛావాయువు నా ఆత్మను స్పృశిస్తోంది.—[3]

1. మతంపై హిబ్బర్ట్ ఉపన్యాసాలు - పేజీ 373.
2. సామ్స్ ఆఫ్ ది సిస్టర్స్ (Psalms of the Sisters) నెం. XI.
3. అదే పుస్తకం, నెం. XXIV.

రైస్‌డేవిడ్స్ చెప్పినట్లుగా[1]—

"ఈ సాంఘిక స్వేచ్ఛ పొందడానికి... బౌద్ధ భిక్షుణులు, తమ వారి కాలంలోని క్రైస్తవ సన్యాసినులవలే తమ సాంఘిక స్థానాన్ని, కుటుంబాల్ని (Domestic Success); మొత్తం ప్రపంచాన్ని కోల్పోయారు ఎంతగా ఆరాధింపబడ్డప్పటికీ, ప్రోత్సాహించబడ్డప్పటికీ ఎవరికో ఒకరికి కొనసాగింపుగా కేవలం బొమ్మలుగా (being adjuncts) చూడబడ్డ ఆ స్త్రీలు ఈనాడు వ్యక్తిగౌరవస్థానాన్ని అందుకోగలిగారు "నున్నటి గుండుతో, పురుష భిక్షుకులతో విభజించి చూడలేనంత పోలికతో వారు కూడా అంగవస్త్రాలు ధరించి వంటరిగా ఎక్కడికైనా వెళ్ళగలిగారు. ఈ సన్యస్త్రీలు ప్రపంచపు లోతులను ఈదగలిగారు, ఉన్నత శిఖరాలను అధిరోహించగలిగారు. ఒంటరిగా, ఎంతో స్వేచ్ఛగా...."

స్త్రీలను భిక్షుణులుగా అనుమతించడంవల్ల బుద్ధుడు స్త్రీలకు విముక్తిమార్గాన్ని చూపడమేకాక, లింగసంబంధం లేకుండా గౌరవాన్ని పొందే అవకాశాన్ని స్త్రీలకు కల్పించాడు. ఆమెకున్న స్వేచ్ఛగూర్చి రైస్‌డేవిడ్స్ మాటల్లో :

లింగసంబంధం లేకుండా తనొక హేతుబద్ధమైన వ్యక్తిగా (rational being) కనీసం తన సోదరుడైనా గుర్తించినందుకు ఆమె ఎంతో ఆనందించింది "జాగరూకత పొందడం" అని బౌద్ధులు పిలుచుకునే విషయమైన - అన్ని విషయాలను ఉన్నదున్నట్లు చూడగలిగే శక్తిని తనకు నేర్పించిన 'అరియాస్'తో, తను ఆధ్యాత్మిక వాతావరణపు

1. తెరిగాథా (Therigatha) ముందుమాట.

ఊపిరిని పీల్చుకోగానే పిటకాల్లో వర్ణించబడిన మత ప్రాభవంయొక్క మేధోపరమైన ఆధ్యాత్మిక సహచరత్వాన్ని ఆమె పంచుకొంది.

'స్త్రీ స్వభావం మనల్నెలా అడ్డుకొంటుంది-అతియాన్?' అని సోమా అనే భిక్కుణి అడిగింది :1—

> "స్థిరమైన ప్రతీకను నిజంగా మేధస్సుకు అర్థమయ్యేలా పరిస్థితి యొక్క నిజమైన స్థితిని అర్థంచేసుకొనే శక్తి ఎవరిలో ఉంటుందో - వారిని గుర్తించడమెట్లా ? ఆయా విషయాల్లో నేను స్త్రీనా లేక పురుషుడినా ? లేక నేను కానిదేమిటి ?—

అనే ప్రశ్న ఎవరికుదయిస్తుందో వారు మాట్లాడేందుకు అర్హులు!, అంతేకాదు. స్త్రీలు భిక్కుణిలు కావడానికి అనుమతించి స్త్రీ పురుష సమానత్వానికి బుద్ధుడు మార్గాన్ని చూపించాడు.

రైస్‌డేవిడ్స్ చెప్పినట్లు : సాంకేతికంగా భిక్కుణిలు భిక్కులకు జూనియర్లు అన్న మాట వాస్తవం. అయితే ఆమె తన తెలివిద్వారా, శ్రేష్ఠతద్వారా సౌభ్రాతృత్వపు ఔన్నత్యంద్వారా 'సమానత్వాన్ని' కోరగలిగింది. గీతాలలో (Psalms), ఒకానొక సందర్భంలో (xxxvii) స్వయానా బౌద్ధధర్మ స్థాపకుడైన బుద్ధుడు, తన వారసుడు, బౌద్ధశ్రేణి నాయకుడైన "మహాకాశ్యపుని"తో సమానంగా 'తేరీ' ఆధ్యాత్మికత్వాన్ని పొందిందని అన్నాడు ఈ సందర్భంగా కన్యాత్వంనే బుద్ధుడు ముఖ్యమైనదిగా పరిగణించలేదన్న విషయాన్ని మనం గమనించాలి పెళ్ళయిన వారు, పెళ్ళి కానివారు, విధవలు చివరకు వేశ్యలు — ఇలా అన్ని వర్గాల స్త్రీలకు ఆయన తన మార్గాన్ని సిద్ధపరిచాడు. వారందరూ పురుషునితో పాటుగా ప్రతిభను, స్వేచ్ఛను, గౌరవాన్ని, సమానత్వాన్ని పొందవచ్చు.

---

1. పామ్స్ (Psalms) నెం. XVI.

# IV

ఒకానొకప్పుడు తామున్న స్థితినుండి భారతదేశంలోని స్త్రీల స్థితి అధోగతికి దిగజారిందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ప్రాచీన కాలపు రాజ్యతంత్రంలో స్త్రీలు నిర్వహించిన పాత్రగురించి ఎక్కువగా చెప్పలేకపోతున్నారు. ఈ దేశపు సామాజిక జీవితంలోనూ, మేధోశక్తి లోనూ స్త్రీలు అత్యంత ఉన్నతమయిన పాత్ర నిర్వహించారు.

తమ బ్రహ్మచర్యాన్ని పూర్తిచేసుకొని వివాహానికి సన్నద్ధం అయిన స్త్రీని ఉపనయనాన్ని పొందవచ్చని అధర్వణవేదంలో స్పష్టంగా ఉంది. స్త్రీలు వేదాలు చదవవచ్చని, వల్లించవచ్చని శ్రౌత సూత్రాలను బట్టి తెలుస్తోంది. స్త్రీలు గురుకులాలకు (కాలేజీకి) వెళ్ళారని, వేదాల యొక్క విభిన్నశాఖల (సెక్షన్లు)ను అధ్యయనం చేశారని, మీమాంసలో ప్రావీణ్యం సంపాదించారని చెప్పేందుకు 'పాణిని అష్టాధ్యాయం' సాక్ష్యం స్త్రీలు గురువులుగా ఉండి, విద్యార్థినులకు వేదాలు నేర్పించారని పతంజలి మహాభాష్యం చెబుతోంది. "మతం, తత్వశాస్త్రం, అధిభౌతికశాస్త్రం" వంటి క్లిష్టమైన విషయాలపై స్త్రీలు బహిరంగ చర్చలలో పాల్గొన్న విషయాలు కోకొల్లలు. జనకుడు - సులభల మధ్య, యాజ్ఞవల్క్యుడు - గార్గిల మధ్య, శంకరాచార్య - విద్యాధరిల మధ్య జరిగిన బహిరంగ వివాదాలన్నీ మనువుకు ముందే భారతదేశంలోని స్త్రీలు విద్య, అధ్యయనాల్లో నిష్ణాతులై అత్యున్నత శిఖరాలను అధిరోహించారని మనకు తెలుపుతున్నాయి.

21

ఒకానొకప్పుడు స్త్రీలను మహోన్నతంగా గౌరవించారనటంలో సందేహమేమీలేదు. ప్రాచీన భారతదేశంలో మహారాజు పట్టాభిషేక సమయంలో ముఖ్యపాత్రవహించిన రత్ను (యజ్ఞానికి చెందిన పంచరత్నులు) లలో మహారాణి ప్రముఖురాలు. ఇతరులతో పాటుగా రాజు రాణికికూడా ప్రార్థనలు సమర్పించేవారు (offering) పట్టాభిషిక్తుడైన రాజు కేవలం మహారాణినే కాక తక్కువ కులాలకు చెందిన తన భార్యలందరినీ ప్రార్థించేవారు. అదేవిధంగా పట్టాభిషేక ఉత్సవం ముగిసిన పిమ్మట తన శ్రేణి ముఖ్యుల (Guilds) భార్యలకు కూడా వందనాలు సమర్పించేవాడు.

ప్రపంచంలోనే స్త్రీలకు ఇచ్చిన గొప్ప స్థానం ఇది. మరి ఈ స్త్రీల అధోగతికి కారకులెవరు? హిందూ ధర్మశాస్త్రాల రచయిత 'మనువే' స్త్రీల అధోగతికి కారకుడు. ఎటువంటి సందేహానికి ఆస్కారం లేకుండా, ఉండేందుకు మనుస్మృతిలో స్త్రీల గురించి మనువు చేసిన కొన్ని చట్టాలను పేర్కొంటున్నాను.

II 213. పురుషుని రెచ్చగొట్టటం స్త్రీ స్వభావం (ప్రపంచంలో). అందువల్ల తెలివైన పురుషులు స్త్రీల (సన్నిధి)ని అంగీకరించరు.

II 214. స్త్రీలు ఒక వెధవనే కాక పండితుడ్ని కూడా తప్పుదోవ పట్టించి, ఈ ప్రపంచంలో అతన్ని కోరికలు, క్రోధానికి బానిసను చేస్తారు.

II 215 తన తల్లితోనూ, సోదరితోనూ, కూతురుతోనూ ఎవ్వరూ ఒంటరిగా ఎవ్వరూ కూర్చోకూడదు. ఎందుకంటే ఇంద్రియాలు చాలా శక్తి కలవి. పండితుడ్ని కూడా అవి లొంగదీసుకొంటాయి.

IX 14. అందాన్ని లెక్కపెట్టకుండా, వయస్సుని కూడా చూడకుండా (ఆలోచించకుండా) అతడు మగవాడైతే (అది చాలు) వారు తమని తాము అందగాడికైనా, కురూపికైనా సమర్పించుకుంటారు.

IX 15. పురుష వ్యామోహంతో, తమ రెచ్చగొట్టే ప్రభావంతో, సహజసిద్ధమైన కర్కశత్వంతో తమనెంత చక్కగా సంరక్షించినప్పటికీ వారు భర్తపట్ల అవిధేయులై ఉంటారు. (ప్రపంచములో)

IX 16. సృష్టిలో సృష్టికర్త వారిలో ఉంచిన స్వభావాన్ని తెలుసుకొని మగవాడు చాలా ప్రయాసపడి స్త్రీనుండి తనను తాను కాపాడుకోవాలి.

IX 17. (వారిని సృష్టించినపుడు) మనువు (వారి ప్రేమకై) పడకను, కుర్చీని, ఆభరణాలను, అపవిత్ర కోర్కెలను క్రోధాన్ని, అపనమ్మకాన్ని స్త్రీలకు కేటాయించాడు.

మనువు దృష్టిలో స్త్రీలెంత అధములో ఇది మనకు తెలుపుతుంది. మనువు ధర్మసూత్రాలు స్త్రీలకు వ్యతిరేకమని మనకు అర్థమౌతుంది.

ఎటువంటి పరిస్థితిలోనూ స్త్రీలు స్వేచ్ఛగా ఉండకూడదు. మనువు అభిప్రాయంలో :-

IX 2. రాత్రింబవళ్ళు ఆయా కుటుంబాల్లో పురుషులు స్త్రీని తమపై ఆధారపడేటట్లు ఉంచాలి. ఒకవేళ వారు ఇంద్రియసుఖాలకు అలవాటు పడితే వారిని తన స్వాధీనంలో ఉంచుకోవాలి.

IX 3. చిన్నతనంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కొడుకులు ఆమెను సంరక్షించాలి. ఒక స్త్రీకి ఎప్పుడూ స్వేచ్ఛనివ్వకూడదు.

IX 5. ప్రత్యేకంగా చెడు తలంపులనుండి, అవి ఎంత అల్పంగా (కన్పించినప్పటికీ) స్త్రీలను వాటినుండి రక్షించుకోవాలి. అలా చేయనట్లయితే అవి రెండు కుటుంబాల్లోనూ విషాదాన్ని కలిగిస్తాయి.

IX 6 అన్ని కులాలవారి ఉన్నతమైన విధి ఏమిటంటే చివరకు ఒక హీనదైన భర్తకూడా (తప్పనిసరిగా) తన భార్యను కాపలా కాసేందుకు కష్టపడాలి.

V 147. ఒక బాలిక, ఒక యువతి చివరకు ఒక వృద్ధురాల కూడా స్వేచ్ఛగా ప్రవర్తించడానికి వీల్లేదు. చివరకు తన సొంత ఇంటిలో కూడా.

V 148. చిన్నతనంలో తండ్రికి, యవ్వనంలో భర్తకు, తన దైవం (భర్త) చనిపోయాక కొడుకులకు స్త్రీ లోబడి ఉండాలి. ఒక స్త్రీ ఎప్పటికీ స్వతంత్రంగా ఉండకూడదు.

V 149. తండ్రి, భర్త, కొడుకులనుండి విడిపోయి ఉండటానికి ఆమె ప్రయత్నించి ఉండకూడదు. అలా విడిపోతే ఆమె రెండు కుటుంబాలను (తనది, భర్తదీ) తిరస్కారం చేసినట్లు అవుతుంది.

స్త్రీలకు విడాకుల ఇచ్చే హక్కు లేదు

IX 45. భర్త, భార్యతో ఏకమైనట్లు ప్రకటించదమైనది అనగా ఒక సారి స్త్రీకి వివాహమయ్యాక విడిపోవడమునేది జరగకూడదు.

చాలామంది హిందువులు ఇక్కడ ఆగిపోయి ఇదే మొత్తం మనువుయొక్క విడాకుల చట్టానికి సంబంధించిన విషయంగా భావించి మనువు వివాహాన్ని పవిత్ర విషయంగా భావించాడని, అందుకనే విడాకులకు అనుమతించలేదని చెప్తూ తమ చైతన్యాన్ని "మనువు అశోచ

డు" పూజించటానికి పరిపెట్టుకుంటున్నారు. కాని ఇది సత్యదూరమైనది. విరాటుడు వ్యతిరేకంగా చేసిన చట్టంలో మనువుయొక్క ఉద్దేశ్యం వేరుగా ఉంది. ఒక పురుషుణ్ణి స్త్రీతో కట్టివేసి పురుషుని స్వేచ్ఛగా వదిలివేయడానికి మనువు ఈ ధర్మసూత్రాన్ని రచించాడు.

భార్యను వదిలిపెట్టకూడదని పురుషుణ్ణి మనువు శాసించడం లేదు. అంతేకాక భార్యని వదిలివేయడానికి (abcnon) చివరకు అమ్మివేయడానికికూడా అతను భర్తకు అనుమతిని ఇచ్చాడు. కానీ స్త్రీ స్వేచ్ఛగా ఉండటాన్ని మనువు విరోధించాడు. మనువు ఏమి అన్నాడో చూడండి :—

IX 46. భార్యను అమ్మివేసినప్పటికీ, తిరస్కరించినప్పటికీ (Repudiate) ఆ భార్య భర్తనుండి విడుదల కాలేదు.

దీనర్థం భర్తచే అమ్మివేయబడిన (వదిలివేయు) తిరస్కరించబడిన భార్య, ఇక ఏనాటికీ ఆమెను కొనుక్కున్న లేదా సేకరించిన వ్యక్తికి న్యాయసమ్మతమయిన (legitimate) భార్య కాలేదు. ప్రపంచంలో ఇంతకంటే కిరాతకచర్య వేరేలేదు. కాని తన చట్టాలను వ్రాసేటప్పుడు న్యాయంగురించి, అన్యాయంగురించి మనువు ఆలోచించనేలేదు. బౌద్ధయుగంలో స్త్రీలు అనుభవించిన స్వేచ్ఛను అణిచివేయాలని మనువు భావించాడు. స్త్రీ స్వేచ్ఛపట్ల ఆగ్రహించిన మనువు స్త్రీ స్వాతంత్ర్యాన్ని విరోధించటానికి స్త్రీల హక్కులను అణిచివేశాడు.

ఆస్తి విషయంలో స్త్రీని ఒక బానిసకంటే హీనంగా మనువు చిత్రీకరించాడు.

IX 416 భార్య, కొడుకు, బానిస ఈ ముగ్గురూ ఆస్తి లేనివారుగా ప్రకటించడమయినది వారు సంపాదించిన [పొందిన] ఆస్తి వారు ఎవరికి చెందుతారో అతనికి చెందుతుంది.

ఒక స్త్రీ విధవ అయినప్పుడు ఆమె భర్త ఉమ్మడి కుటుంబంలో పోషణాన్ని (Maintanance), ఆమె భర్త ఉమ్మడి కుటుంబనుండి విడిపోతే ఆమెకు భర్త ఆస్తిలో విధవ భరణాన్ని (Widows Estate) మనువు అంగీకరించాడు. కానీ ఆ ఆస్తిపై ఆమెకు సర్వాధికారాలు ఉండటానికి మనువు అంగీకరించలేదు.

మనువు సూత్రాం ప్రకారం స్త్రీని శారీరక చిత్రహింసలకు (Corporal Punishment) గురిచేయవచ్చు భర్త భార్యనికొట్టడాన్ని మనువు అంగీకరించాడు.

VIII 229. భార్య, కొడుకు, విద్యార్థి, బానిస, తన తమ్ముడు (of full blood) తప్పు చేస్తే వారిని తాడుబెట్టిగాని. చీల్చిన వెదురు కర్రపెట్టికాని బాదాలి.

మనువు సూత్రాల ప్రకారం స్త్రీకి జ్ఞానం సంపాదించుకొనే హక్కు లేదు. స్త్రీ వేదాలు చదవడాన్ని మనువు నిషేధించాడు.

II 66. స్త్రీలకై సంస్కారాలు ఆచరించడం తప్పనిసరి. కానీ వేద మంత్రాలు చదవకుండా వాటిని ఆచరించాలి.

బ్రాహ్మణుల ప్రకారం అర్పణలు సమర్పించుకొనటం (Offering Sacrifices) మతంయొక్క ముఖ్యలక్షణం. స్త్రీలు ఇటు

వంటి విధులు చేయకుండా మనువు నిషేధించాడు. మనువు దాన్ని ఈ విధంగా చెప్పాడు :

XI 36 - 37. వేదాలు నిర్వచించిన వైదిక అర్చనలను స్త్రీ చేయకూడదు, నిర్వహించకూడదు. ఒకవేళ ఆమె తనుత ఆ పనులు చేస్తే నరకానికి వెళుతుంది.

ఆటువంటి అర్చనలు నిర్వహించకుండా ఆమెను అనర్హురాలిని చేసేందుకు బ్రాహ్మణులు తమ సహాయ సహకారాన్ని అందించకుండా మనువు నిరోధించాడు.

IV 205 - 206 స్త్రీ నిర్వహించిన అర్చనల్లోని ఆహారాన్ని బ్రాహ్మడు తినకూడదు. స్త్రీ నిర్వహించిన అర్చనలు దేవునికి దురదృష్టకరమైనవి, దేవుడు అంగీకరించనివి. అందుకనే వాటిని మనం బహిష్కరించాలి.

చివరిగా స్త్రీకి సంబంధించిన జీవితధర్మాన్ని మనువు ఆమె ముందుంచాడు. అతని మాటల్లోనే అది చదివితే మంచిది.

V 151. తన తండ్రిద్వారా ఏ వ్యక్తికైతే ఆమె ఇవ్వబడిందో లేక తన తండ్రి అనుమతితో ఆమె సోదరుడు ఆమెను ఏ పురుషునికైతే ఇస్తాడో అతని జీవితాంతం ఆమె అతనికి లోబడి ఉండాలి. అతను చనిపోయిన తరువాత అతని స్మృతిని అగౌరవపరచకూడదు. (అతని ఆలోచనలోనే బతకాలి)

V 154. నీతిపంచితుడైనా, ఇతరచోట్ల సుఖాలనుభవిస్తున్నా, మంచి

లక్షణాలు లేనప్పటికీ ఆ భర్తను విశ్వాసపాత్రమైన స్త్రీ ఎల్లప్పుడూ దేవునిలా ఆరాధించాలి.

V 155. తమ భర్తంను వదిలి అర్పణలూ, దానాలూ, ఉపవాసాలూ స్త్రీలు చేయవలసరంలేదు. ఒక స్త్రీ తన భర్తకు విధేయురాలై ఉంటే, కేవలం ఆ కారణంవల్లే ఆమె స్వర్గానికి వెళుతుంది.

ఇంకా లోతుగా వెళితే మరీ ముఖ్యమైన అత్యంత సంకుచిత మైన దుర్మార్గపు ఆదర్శాన్ని స్త్రీలకై మనువు నిర్వచించాడు.

V 153. పవిత్ర మంత్రాలతో ఒక భార్యను వివాహమాడిన భర్త ఎల్లప్పుడూ ఆమెకు సంతోషశక్తిగా ఉంటాడు. దగ్గర ఉన్నప్పుడూ, దేశాంతరంలోనూ (Season and out of Season), ఈ ప్రపంచంలోనూ, పరలోకంలోనూ.

V 150. తన ఇంటి పనులు చేసుకొనే సమయాల్లో ఆమె ఎల్లప్పుడూ ఆనందంగానూ, తెలివిగానూ ఉండాలి. అంట్లు తోమే సమయంలో జాగ్రత్తగాను, ఖర్చు చేసేటప్పుడు పొదుపుగానూ ఉండాలి.

ఒక స్త్రీకి ఇదే ఉన్నతాదర్శమని ఈనాటికీ హిందువులు భావిస్తున్నారు!'

స్త్రీల అర్హతలగూర్చి చెప్పి తన తలపై కీర్తికిరీటాన్ని పెట్టుకున్న ఈ మనువే స్త్రీలను చంపడం కేవలం ఉపపాతకమేనని (చిన్న

నేరం—Minor offence) చెప్పి మరో క్రొత్త చట్టాన్ని ప్రవేశ పెట్టాడు.

X 167. శాగవం, స్త్రీలను, శూద్రులను, వైశ్యులను, క్షత్రియులను, నాస్తికులను చంపడం చిన్న నేరం. (minor-offence)

శూద్రుణ్ణి, వైశ్యుణ్ణి లేక క్షత్రియుణ్ణి చంపడం కేవలం ఉప పాతకమని మనువెందుకు చెప్పాడో మనం తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు. బ్రాహ్మణుడు వీళ్ళందరికంటే అధికుడు అని నిరూపించడానికి మనువు ప్రయత్నించాడు. అందుకే 'బ్రాహ్మణ హత్య మహాపాతకం' అని మనువు చెప్పాడు కానీ శూద్రులతో పాటు ఈ చట్టాన్ని స్త్రీలకుకూడా మనువు ఎందుకు అపాదించాడు? కేవలం మనువు దృష్టిలో స్త్రీకి ఎటు వంటి విలువ లేకపోవడంవల్లనే.

ఈ ఉదాహరణలన్నీ చూశాక భారతదేశంలో స్త్రీల అధోగతికి మనువే కారణమని అంటే ఎవరైనా సందేహించగలరా? చాలామందికి దీనిగూర్చి తెలుసు. కానీ వారు రెండువిషయాలు తెలుసుకోలేకపోయారు. ఒకటి మనువుకోని ప్రత్యేకత (Peculiar) ఏమిటో వారికి తెలియలేదు. స్త్రీలగూర్చి మనువు చెప్పిన చట్టాలను పేర్కొనడంలో కొత్తదనమేమీ లేదు.

భారతదేశంలో బ్రాహ్మణిజం పుట్టినప్పటినుంచీ బ్రాహ్మణుల కున్న అభిప్రాయాలే అవి. మనువుకు ముందు ఈ అభిప్రాయాలన్నీ 'సాంఘిక సిద్ధాంతంగా' చలామణిలో ఉండేవి. సాంఘిక సిద్ధాంతాన్ని 'రాజ్యంయొక్క చట్టం' (Law of State) గా మార్చడమే మనువు

చేసిన పని. వారికి తెలియని రెండవ విషయమేమిటంటే స్త్రీలపై మనువు ఇన్ని ఆంక్షలు అపాదించడానికి దారితీసిన కారణాలేమిటని, ఆనాటి ఆర్యసమాజంలో రెండు ప్రధాన అంగాలుగా ఉన్న స్త్రీలు, శూద్రులు బౌద్ధంలోకి చేరుతూ వుండటం, తద్వారా బ్రాహ్మణ మతంయొక్క పునాదులు కదలటం దీనికి కారణం బౌద్ధంలోకి ఉప్పెనలా చేరుతున్న స్త్రీలను ఆపడానికి మనువు ప్రయత్నించాడు.

కేవలం ఈ కారణంవల్లనే మనువు స్త్రీలపై ఇన్ని ఆంక్షలను విధించి వారిని శాశ్వతంగా బంధీకృతులను చేశాడు. మనుస్మృతిలోని ఈ క్రింద ఉదాహరణలను పరిశీలిస్తే మనకు ఈ కారణంపట్ల ఎటువంటి సందేహమూ కలుగదు.

V 88. వర్ణసంకరంవల్ల జన్మించినవారికి సన్యాసదీక్ష(ascerticism)ను స్వీకరించినవారికి, ఆత్మహత్య చేసుకున్నవారికి జరిగే అంత్య క్రియలను నిషేధించాలి.

V 89. భిన్న సాంప్రదాయం (Hereticsect)లో చేరిన స్త్రీలకు స్వేచ్ఛగా ప్రవర్తించే స్త్రీలకు, గర్భస్థ శిశువును, భర్తను గాయపరచిన స్త్రీలకు, మద్యపానం చేసే స్త్రీలకు కూడా ఈ అంత్యక్రియల విధుల నిషేధించాలి.

ఇతరులతో పాటుగా ఈ నిషేధం సన్యాసాన్ని స్వీకరించిన వారివట్ల, మతభ్రష్టులైన (బౌద్ధంలో చేరిన) స్త్రీలపట్ల ఎక్కువ పెట్టబడింది. 'సన్యాసం' అంటే పరివ్రాజకత్వం (తమ బంధు మిత్రులను, ఇళ్ళను

వదిలి బౌద్ధదీక్ష స్వీకరించినవార)ని అర్థం " అప్పట్లో హిందూమతంలో "సన్యాసదీక్ష" అనే భావం ఏర్పడలేదు. తరువాత కాలంలో బౌద్ధధర్మ పోటీని ఎదుర్కోవడానికై బ్రాహ్మణులుకూడా 'సన్యాసులవ్వడం' మొదలుపెట్టారు. స్వీకరించినవారిని మతభ్రష్టులని అంటే మనువు ఆలోచనల ప్రకారం బౌద్ధమతం స్వీకరించటం తప్ప మరేమీ కాదని ఈ నిషేధాన్ని పరిశీలించినవారు అర్థం చేసుకోగలరు. కాబట్టి ఒక సన్యాసికి, ఒక అన్య (మతభ్రష్ట) సంప్రదాయం*లో చేరిన స్త్రీలకు అంత్యక్రియలను నిషేధించటం ద్వారా బౌద్ధంలో చేరినవారి కుటుంబ సభ్యులందరి (స్త్రీ అయినా పురుషుడైనా) అంత్యక్రియల విధులను నిషేధించడానికే మనువు ఈ పని చేశాడు. బౌద్ధమతానికి మనువు పరమ శత్రువు. మనువు స్త్రీలపై ఇంత నిషేధం విధించడానికి గల రహస్యం ఇదే. ఎందుకంటే ఒక కుటుంబాన్ని బౌద్ధం స్వీకరించకుండా చేయాలంటే ఆ కుటుంబంలోని స్త్రీలను అణచాలని మనువుకు తెలుసు. (స్త్రీలు చేపట్టిన ఉద్యమం విజయవంతమవుతుంది కాబట్టి) అందువల్ల

---

* "హెరెటిక్ సెక్ట్" (అన్య సంప్రదాయం లేక అన్యమతం లేక మతభ్రష్టత్వం) అప్పుడు ఉచ్ఛస్థితిలో ఉన్న ఆర్య భావజాలానికి భిన్నంగా ఉన్న ఇతర భావజాలాలన్నిటినీ ఈవిధంగా పిలిచాడు. భిన్న సంప్రదాయాలు కలవారంటే ఆర్య సంప్రదాయాన్ని అంగీకరించనివారని అర్థం. వీరే మతభ్రష్టులు. తమ మతాన్ని అంగీకరించనివారిని ముస్లింలు 'కాఫిర్లు' అంటారు. క్రైస్తవులు 'పేగన్స్' అని పిలుస్తారు—అను.

భారతదేశంలో స్త్రీల దుస్థితికి, అధోగతికి కారకుడు మనువే కాని బుద్ధుడు కాదని మనం తెలుసుకోవాలి.

ఈ కొద్ది పేజీలలోనే నేను హిందూ స్త్రీల ఉన్నతి - పతనాలకు గల కారణాలను వివరించడానికి ప్రయత్నించాను ఈ హిందూ స్త్రీల పతనానికి ఎవరు కారకుడో అందుకు గల కారణములేమిటో కూడా వివరించాను. స్త్రీల పతనానికి కారణం బుద్ధుడు కాదని నిష్పక్షపాతంగా ఆలోచించేవారెవరైనా గ్రహిస్తారని నేను ఆశిస్తున్నాను. బుద్ధుడు చేసిందల్లా స్త్రీని పురుషునితో సమానంగా నిలబెట్టడానికి ప్రయత్నించడమే.



హైదరాబాద్-500 044.